# అదృష్టం ఎవరిని వరిస్తుందో!?

## -తిరుపతి జిల్లా టిడిపి అనుబంధ విభాగాల కమిటీలకు కసరత్తు



ప్రభాతవార్త-తిరుపతి:
రాష్ట్రంలో కూటమిప్రభుత్వం ఏర్పాటైన పద్దెనిమిదినెలల తరువాత సిఎం చంద్రబాబు సొంత జిల్లాలో, తిరుపతి పార్లమెంట్ జిల్లాలో ఏర్పాటుకానున్న అనుబంధ విభాగాల కమిటీలకు కసరత్తు మొదలైంది. ఈ కమిటీల్లో పార్టీకోసం ఏళ్ళతరబడి పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యతనివ్వాలనేది తొలినుండి సిఎం చంద్రబాబు, మంత్రి, యువనేత నారాలోకేశ్ స్పష్టమైన సూచనలు. గతనెలలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమించిన అధిష్టానం పనబాకలక్ష్మి, దివాకర్‌రెడ్డిలకు ప్రాధాన్యత కల్పించింది. ఆ ఇద్దరు నేతలు తిరుపతి పార్లమెంట్ పరిధిలో పరిస్థితులును, పార్టీలో కార్యకర్తలు, నాయకులు, క్రియాశీలురును దృష్టిలో ఉంచుకుని పదవులు కేటాయించాల్సి ఉంది. ఇప్పుడు టిడిపి అనుబంధ విభాగాల ఏర్పాటుకు సంసిద్ధులవుతున్నారు. బుధవారం తిరుపతి పార్లమెంట్ టిడిపి విభాగానికి సంబంధించి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ కో ఆర్డినేటర్ దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో "తిరుపతి జిల్లా అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుపై కూలంకుషంగా సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటికే ఆశావహుల నుండి అందిన వినతులు, సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుని ఈ కమిటీలు నియామకం కానున్నాయి. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి , పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి సి.దివాకర్ రెడ్డి తిరుపతిజిల్లా కు చెందిన టిడిపి ఎమ్మెల్యేలతో కీలకంగా చర్చించారు. తిరుపతి జిల్లాలో అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటుకు కసరత్తు మొదలుపెట్టారు. తిరుపతి జిల్లాలో ప్రధాన పార్టీ కమిటీతో పాటు అనుబంధ విభాగాలు కూడా ఎంతో కీలకమని, తెలుగు మహిళ, తెలుగు యువత, బిసి, ఎస్సీ, ఎస్టీ సెల్, వాణిజ్య విభాగం ఇలా మరిన్ని అనుబంధ విభాగాలు ఏర్పాటు చేసి, పార్టీకి ఎప్పటినుండో కష్టపడి పనిచేసిన వారికి ఈ కమిటీల్లో సముచిత స్థానం కల్పించడంతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం కలిగించే చూడనున్నామని దివాకర్‌రెడ్డి తెలిపారు. మరీ అ అదృష్టవంతులు ఎవరనేది నెలాఖరులకు తేలిపోనుంది.




## టిటిడి ద్వారా పద్మావతి,ద్రవిడ వర్సిటీకి గ్రాంట్ల పెంపు

### – పద్మావతి వర్సిటీకి 1.50కోట్లు, ద్రవిడ వర్సిటీకి కోటి




**కుప్పం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ద్వారా తిరుపతి పద్మా వతి మహిళా వర్సిటీ, ద్రవిడ విశ్వవిద్యాలయంకు ఏటా అందిస్తున్న నిర్వహణ గ్రాంట్ల నగదు మొత్తం పె ంచుతూ గురువారం ప్రభుత్వ ఎక్స్ అఫిషియో కార్యదర్శి హరిజవహర్‌లాల్ ఉత ్తర్వులు జారీ చేశారు. తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంకు ఇదివరకు ఏటా అందజేస్తున్న కోటి రూపాయల గ్రాంట్‌కు అదనంగా మరో యాభై లక్షలు మొత్తం 1.50కోట్లు చెల్లించేలా ఉత ్తర్వుల్లో పేర్కొన్నారు. అదే విధంగా కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంకు ఏటా అందిస్తున్న యాభై లక్షలకు అదనంగా మరో యాభై లక్షలు కలిపి కోటి రూపాయల గ్రాంట్‌ను అందించాలని పేర్కొన్నారు. ఈమేరకు తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్యకార్యనిర్వహణాధికారికి తగు చర్యల నిమిత్తం ఆదేశాలిచ్చారు.

# కైలాసగిరిప్రదక్షిణలో ఆదిదంపతులు

## -శివనామస్మరణతో ప్రతిధ్వనించిన దక్షిణ కైలాస పర్వత శ్రేణులు



ఉభయదారులు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి వెంటరాగా గిరిప్రదక్షిణకు బయలు దేరిన స్వామి అమ్మవార్లు, గిరి ప్రదక్షిణకు వెంటనడిచిన భక్తులు

(శ్రీకాళహస్తి ప్రభాతవార్త)
శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలకు భక్త జనం నుంచి విశేష స్పందన వచ్చింది. గురువారం జరిగిన గిరి ప్రదక్షిణకు జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. మాజీ శాసన సభ్యుడు బియ్యపు మధుసూధరెడ్డి, కుటుంబసభ్యులు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఇఒ డి. బాపిరెడ్డి, ఎఇఒ మోహన్, పర్యవేక్షించగా సిబ్బంది వెంట రాగా 22 కిలో మీటర్ల గిరి ప్రదక్షిణ ఎంతో ఆనందంగా సాగింది. ముందు మాజీ ఎంఎల్ఏ వారి సహాచరులు వెనుక ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టె సాయి వారి సహాచరులు వెంటరాగా గిరిప్రదక్షిణం ప్రారంభమైంది. దక్షిణ కైలాసనాధుడు, భూతనాధుడు, కరిచర్మంభాధారి, స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుడు కైలాసపర్వత శ్రేణుల్లో విహరిస్తూ భక్త జనాన్ని కరుణా కటాక్షాలతో అనుగ్రహించాడు. ఆదిదంపతులు నవ వధువులుగా కళ్యాణోత్సవం అనంతరం కైలాసగిరి పర్వతాల్లో గిరి ప్రదిక్షణ చేస్తూ గంధర్వ కిన్నెర పురుషార్థ మునిమహర్షులతో పాటు సామాన్య భక్తులకు స్వయంగా తరలివచ్చి దర్శన భాగ్యం కల్పించారు. ఆలయంలోని అలంకార మండపంలో స్వామిఅమ్మవార్లకు విశేష అలంకారాలు చేసి సప్పరాల్లో వుంచి బోయిలు మోస్తూ గిరిప్రదక్షిణకు తీసుకొని వెళ్ళారు. స్వయంగా శ్రీకాళహస్తీశ్వరుడే గిరిప్రదక్షిణకు బయలుదేరడంతో స్వామిఅమ్మవార్ల వెంట అశేష భక్త జనం శివనామస్మరణలు చేస్తూ గిరిప్రదక్షిణకు తరలివెళ్ళారు. స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులను పట్టణ పురవీధుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన దేవుని బాట మీదుగా గిరిప్రదక్షిణ సాగింది. ఆయా మండపాల్లోనూ, వాడవాడలా, ఇంటింటా భక్తజనం స్వామిఅమ్మవార్లకు నీరాజనం పట్టారు. అడుగడుగునా భక్తులు స్వామిఅమ్మవార్లకు కర్పూర హారతులిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కొండకోనల్లో స్వామి అమ్మవార్ల రాకకు భక్తజనం మామిడి, అరటి తోరణాలతో సింగారించి వాకిళ్ళు ముందు ముగ్గులు వేసి దేవదేవునికి ఘనస్వాగతం పలికారు. దారిపొడవునా గిరిప్రదక్షిణకు విచ్చేసే భక్త జనాలకు అటు దేవస్థానం, ఇటు స్వచ్ఛంద సంస్థలు మరో వైపు ఆయా గృహస్తులు మంచినీరు, మజ్జిగ, పండ్లు, ప్రసాదాలు, అన్నదానాలు విరివిగా అందించారు. దారిపొడవునా తండోపతండాలుగా భక్తజనం స్వామిఅమ్మవార్ల వెంట నడుస్తూ శివనామస్మరణలు చేస్తూ అచెంచల భక్తితత్వంతో గిరిప్రదక్షిణ నిర్వహించారు. భక్తజనంతో నిండిన కైలాసగిరి పంక్తులు శివహోం అంటూ ప్రతిధ్వనించాయి. నవదంపతులుగా విచ్చేస్తున్న ఆదిదంపతులను తిలకించడానికి కొండాకోనల్లో భక్తజనం బారులు తీరి దారిపొడవునా నీరాజనాలు పట్టారు.

# టూరిజం అభివృద్ధి చేయాలి

## - శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ



వెంకటగిరి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త
వెంకటగిరి నియోజకవర్గంలోని వెనుకబడిన రాపూరు, కలువాయి మండలాలను పర్యాటక పరంగా అభివృద్ధి చేయాలని శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక, ప్రకృతి సంపదలతో ప్రసిద్ధిగాంచిన ఈ ప్రాంతాల్లో టూరిజంను ప్రోత్సహిస్తే యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని తెలిపారు. రాపూరు మండలంలోని పెంచలకోన నందు ఉన్న పెనుశీల లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం పవిత్ర క్షేత్రంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోనే పేరు గాంచిన పుణ్యక్షేత్రమని పేర్కొన్నారు. 2024 ఎన్నికల ప్రచారంలో భాగంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇక్కడికి వచ్చి పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రకృతి అందాలు, కొండల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం కలిగిన ఈ ప్రాంతాన్ని సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. 1983లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాపూరు మండలం నందు కండలేరు జలాశయంను నిర్మించారని ఆయన పేర్కొన్నారు. చెన్నై ప్రజల తాగునీటి అవసరాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాల ప్రాంత రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టు రూపుదిద్దుకుందని చెప్పారు. చెన్నైకు పైపులైన్ల ద్వారా నీరు తరలించే ప్రతిపాదనలు వచ్చినప్పటికీ, స్థానిక రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని కాలువ నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారని వివరించారు. తెలుగుగంగ నీటితో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సుమారు 1.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతోందని గుర్తుచేశారు. గతంలో వర్షాధారంపై ఆదారపడి సజ్జ, రాగి, జొన్న వంటి వెల్ది పంటలు సాగు చేసిన రైతులు నేడు వరి పంటను రెండుకార్లు పండించగలుగుతున్నారంటే అది ఎన్టీఆర్ దూరదృష్టి ఫలితమని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కండలేరు డ్యాం మట్టికట్టకు రివెట్‌మెంట్ నిర్మించకపోతే కోతకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కలువాయి మండలంలోని పెన్నబద్వేలు, పెన్నానది వద్దున ఉన్న పురాతన దేవాలయాలను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కండలేరు డ్యాం, కలువాయి మినీ రిజర్వాయర్ వద్ద బోటింగ్ సదుపాయం, పార్కు ఏర్పాటు చేస్తే పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని సూచించారు. రాపూరు, కలువాయి మండలాల్లో భక్తులు ఆధ్యాత్మిక అనుభూతిని ఆస్వాదించడంతో పాటు ప్రకృతి సోయగాలను వీక్షించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందు దుర్గేష్ కృషి చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతం పర్యాటక పరంగా అభివృద్ధి చెందితే ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.

# అశ్వవాహనంపై కైలాసనాధుడు-సింహవాహనంపై అమ్మవారు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి స్వామి అమ్మవార్లు కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు పసిడి వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారు అశ్వవాహనంపై, అమ్మవారు సింహా వాహనంపై దివ్యాలంకార భూషితులై భక్తులకు దర్శన మిచ్చారు. ఇఒ బాపిరెడ్డి స్వామిఅమ్మవార్ల ఊరేగింపును ప్రారంభించారు. దాంతో పట్టణ ప్రజలు ఎంతో సంబరపడ్డారు. ఈ ఏడాది రాత్రి ఉత్సవం ప్రకటించిన సమయానికి ప్రారంభించారు. పట్టణ, చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు కూడా దర్శనం చేసుకునే భాగ్యం కల్గించారు.

ఎదురుసేవలో జనం జనం

సాధారణంగా స్వామి అమ్మవార్లు గిరిప్రదక్షిణం అంటే ఆలస్యం జరిగేది. అయితే ఈ ఏడాది గిరిప్రదక్షిణంలో సిబ్బంది కూడా ఉత్సాహంగా పరుగులు తీశారు. ప్రముఖ ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు ప్రకటన తరువాత గిరి ప్రదక్షిణకు ప్రాధాన్యత పెరిగింది. గ్రామాల్లో భక్తుల సేవల్ని అందుకుంటూ స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణ సాగింది. తెలుగుగంగ రామాపురం రిజర్వాయర్ సమీపంలోని అంజూరువారి మండపం వరకు వెళ్ళటంతో మోతకూలీలు కూడా స్పీడ్‌గా పరుగులు తీసారు. ఉదయం 9గంటలకు ఊరేగిన స్వామి అమ్మవార్లు ప్రారంభించారు

పురప్రదర్శనః

స్వామి అమ్మవార్లను బోయిలు మోసుకొని వచ్చి ఆలయంలో అలంకార మండపంలో ప్రతిష్టించారు. అక్కడ చక్కగా అలంకరించి వాహనాల మండపం వద్దకుచేర్చి అక్కడ స్వామివారిని అశ్వవాహనంపై అమ్మవారిని సింహవాహనంపై ప్రతిష్టించి ఉత్సవం జరిపారు. ఏర్పాట్లను ఆలయ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, పర్యవేక్షకుడు నాగభూషణం యాదవ్, దఫేదార్ రాజాల సారధ్యంలో పర్యవేక్షించారు.







ఓబులవారిపల్లి మండలంలో

# క్రూర మృగాల సంచారం...

## భయాందోళనకు గురవుతున్న రైతన్నలు





ఓబులవారిపల్లి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలంలో అటవీ శివారు ప్రాంతాలైన గాజుల. వై కోట. లింగిరెడ్డిపల్లి పంచాయతీలోని కురుగుంట్ల పల్లె గ్రామ పంట పొలాలలో ఎలుగుబంట్లు మరియు ఏనుగులు సంచరిస్తున్నట్లు రాత్రి వేళల్లో పళ్ళతోటల్లో ఉన్న రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గాజుల జీవి పురం పంట పొలాలు ఫారెస్ట్ బోర్డులో ఏనుగులు సంచరిస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు రైతులు తెలిపారు అయితే రాత్రి వేళల్లో పొలాల వద్ద . కాపలా ఉండాలన్న భయభ్రాంతులకు గురి కావాల్సి వస్తుందని అటవీ శివారు ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు లింగిరెడ్డిపల్లి చిట్వేలు ఫారెస్ట్ దగ్గర ఉన్నందున అక్కడ కూడా ఎలుగుబంట్లు సంచరిస్తున్నట్లు సమాచారం ఏది ఏమైనా ముందుగానే నష్టం జరగకుండా ఉండేందుకు అటు ఫారెస్ట్ అధికారులు మరియు ఇటు రైతులు ఇరువురు కలిసి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా అటవీ శివారు గ్రామాల ప్రజలు కోరుతున్నారు

### ఎలుగుబంట్లు సంచారంతో..

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారి పల్లిమండలంలో పలుగ్రామాలలో ఎలుగుబంట్లు సంచరిస్తున్న సందర్భంగా అటవీ శివారు గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గురువారం మండల పరిధిలోని ఎల్లాయపల్లి గ్రామంలో ఎస్సై ప్రజలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎలుగుబండ్ల సంచరిస్తున్న సందర్భంగా రైతులు పంట పొలాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉం డాలని, నలుగురైదుగురు కలిసి పంట పొలాల వద్దకు వెళ్లాలని ఆయన సూచించారు.

# రోడ్డు విస్తరణ పనులు వేగవంతం

**చిత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**




చిత్తూరు నగర పరిధిలో పలమనేరు రోడ్డులో దర్గా సర్కిల్ నుండి ఇరువారం జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయి. చిత్తూరు పట్టణం మున్సిపల్ కార్పొరేషన్ స్థాయికి ఎదగడంతో దానికి అనుగుణంగా ప్రధాన రోడ్లు విస్తరించాల్సి వుండటంతో మున్సిపల్ కార్పొరేషన్ గత నాలుగేళ్ళుగా రోడ్ల విస్తరణపై దృష్టి కేంద్రీకరించింది. స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు రోడ్ల విస్తరణతోనే చిత్తూరు అభివృద్ధి చెందుతుందని గట్టిగా విశ్వసించడం, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ సైతం రోడ్ల విస్తరణ జరిగితే నగర రూపు రేఖలు మారుతాయని భావించి ముందడుగు వేశారు. ఇప్పటికే కొన్ని ప్రధాన రోడ్లను విస్తరించిన మున్సిపల్ కార్పొరేషన్ ప్రస్తుతం పలమనేరు రోడ్డులో దర్గా సర్కిల్ నుండి ఇరువారం జంక్షన్ వరకు రోడ్ల విస్తరణకు చర్యలు చేపట్టింది, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగేంద్ర రోడ్ల విస్తరణకు అడ్డంగా వున్న దుకాణ, ఇళ్ల యాజమానులతో చర్చలు నిర్వహిస్తూ వారి అంగీకారంతోనే రోడ్లకు అడ్డంగా వున్న ఇళ్ళు, దుకాణాలను తొలగించే చర్యలకు పూనుకుంటున్నారు. ఈ క్రమంలో గాంధీ రోడ్డులో గురువారం 150 అడుగుల పొడవున ప్రహరీలను తొలగించడం జరిగింది. భవన యాజమానులతో పలుమార్లు చంర్చించి వారి అంగీకారంతో రోడ్ల విస్తరణకు అవసరమైన 150 అడుగుల స్థలంను ఎసిపి నాగేంద్ర అంగీకరింపజేశారు.

# ఇంటింటికీ... తెదేపా కుటుంబ సాధికార సభ్యులు

## - ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సిఎం చంద్రబాబు ఆదేశం !!
## - ప్రభుత్వ పథకాల్లో లబ్దిపై ఆరా.. చేయాల్సిన పనులపై సూచనల స్వీకరణ !!

కుప్పం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త
రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 2024 ఎన్నికల్లో అఖండ విజయం చేకూర్చిన ప్రజల కష్టసుఖాలు, సమస్యలు తెలుసుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఈమేరకు తెలుగుదేశం పార్టీ పరంగా పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లేలా చర్యలు చేపట్టారు. ఈబాధ్యతలను పార్టీలో నియమించిన కుటు ంబ సాధికార సభ్యులు (కెఎస్ఎస్)లకు అప్పగించారు. వీరు తమ పరిధిలో ఉన్న కుటుంబాల స్థితిగతులు, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, అందాల్సిన పథకాలు, ప్రభుత్వం నుంచి ఆ కుటుంబాలకు చేయాల్సిన పనుల గురించి వివరాలు సేకరించనున్నారు. దీంతో పాటు సిఎం చంద్రబాబునాయుడు పాలనపై కూడా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడంతో పాటు ప్రజల సూచనలు సైతం స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమం కుప్పం నియోజకవర్గంలో మొదలైంది.

**కుటుంబాల వివరాలు :** ప్రతి కుటుంబ సాధికార సభ్యులు (కెఎస్ఎస్)లకు ఇరవై కుటుంబాల వంతున అప్పగించారు. వీరు తమ పరిధిలో ఉన్న ఇరవై కుటుంబాల వివరాలు సేకరిస్తారు. ఇంటి యజమాని, కుటుంబ సభ్యులు, వయస్సు, విద్యార్హత, చేస్తున్న వృత్తి వివరాలను నమోదు చేస్తారు.

**ప్రభుత్వపథకాల్లో లబ్దిపై ఆరా :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో ఆయా కుటుంబాలకు లబ్ది కలుగుతోందా లేదా అనే వివరాలు సేకరిస్తారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికివందనం, ముఖ్యమంత్రి సహాయనిధి, ఆరోగ్యసేవ, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఫీజు రీఎంబర్స్‌మెంట్ అర్హత ఉందా లేదా, వాహనమిత్ర సాయం, ఇంటి బిల్లులు, ఉచిత గ్యాస్ కనెక్షన్, ఉపాధిహామీ, గోకుల ంషెడ్లు, బిందుసేద్యం పరికరాలు తదితరాల్లో ప్రభుత్వపరంగా లబ్ది పొందారా లేదా అనే సమాచారం సేకరిస్తారు. ప్రభుత్వం చేయాల్సిన పనులు..సమస్యలు : ప్రజలకు ప్రభుత్వ పరంగా ఇంకా ఏమేమి చేయాల్సి ఉంది అనేవిషయంగా సైత ం కుటుంబ సాధికార సభ్యులు సమాచారం సేకరిస్తారు. దీనికితోడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సైతం అడిగి తెలుసుకుంటారు. ఈ సమాచార సేకరణతో ప్రజల యొక్క సాధన బాధలు మరింత నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టే ందుకు సిఎం చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేయించనున్నారు. ఏది ఏమైనా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కారంపై సిఎం చంద్రబాబునాయుడు దృష్టి సారిస్తారనేందుకు ఈ ఇంటింటికీ కార్యక్రమం కూడా ఓ ఉదాహరణగా నిలుస్తోంది.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన.2.0 హౌసింగ్ స్కీమ్ మంజూరు పత్రాలను పంపిణీ

## -నగరపాలక కమిషనర్ మౌర్య

తిరుపతి, పిబ్రవరి 19ప్రభాతవార్త:



తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ,2025-26 సంవత్సరానికి గత సంవత్సరంలో దరఖాస్తుచేసుకున్న లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 స్కీము కింద మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య ఇంటి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 హౌసింగ్ స్కీం ద్వారా తిరుపతి నగరంలో సొంత స్థలము కలిగి ఉండి 2025 సంవత్సరంలో అప్లికేషన్ పెట్టుకున్న దాదాపు 130 మంది లబ్ధిదారులకు ఇల్లు మంజూరయ్యాయని, వాటిని లబ్ధిదారులు సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఒక లక్ష యాభై వేలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు, మొత్తము రెండు లక్షల 50 వేల రూపాయలు లబ్ధిదారులకు సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దీంతో పాటు లబ్ధిదారులు సొంతంగా కొంత డబ్బును వెచ్చించి ఇల్లును నిర్మించుకోవాలని తెలిపారు, పట్టాలు తీసుకున్న లబ్ధిదారులందరూ ఈనెల 31 లోపు నిర్మాణాలు ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, జిల్లా హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఈఈ శ్రీరాములు రెడ్డి, డి.ఈ రమణయ్య, హౌసింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ కాటమరాజు, ఏఈ సంతోష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రేపు నాగయ్య కళాక్షేత్రంలో జాబ్ మేళా

**చిత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** చిత్తూరు నగర పాలకసంస్థ మెప్మా-నిపుణ ఆధ్వర్యంలో శనివారం చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానున్న ఈ జాబ్ మేళాలో 20కి పైగా కంపెనీలు పాల్గొననున్నాయన్నారు. ఫార్మా, హాస్పిటల్స్, మ్యానుఫాక్చరింగ్, ఫైనాన్స్, బ్యాంకింగ్, ఎలక్ట్రిక్ రంగాలకు సంబంధించి పలు కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి హాజరు కానున్నాయని కమీషనర్ తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే యువత 81212 12873 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## స్వచ్ఛ సర్వేక్షణ సర్వే విజయవంతం : కమీషనర్



**చిత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేను సమన్వయంతో విజయవంతం చేయాలని మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ పిలుపునిచ్చారు. చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో గురువారం స్వచ్ఛ సర్వేక్షణ సర్వేకు సంబంధించి ఒక రోజు సామర్థ్య వికాస, శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్ మాట్లాడుతూ నగరంను పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కంకణం కట్టుకుని ముందడుగు వేయాలన్నారు. రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించిన మాధురిమ, హరీష్‌లు పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ లక్ష్యాలు, అమలు విధానం, ఫీల్డ్ స్థాయి డేటా సేకరణ, పౌర భాగస్వామ్యం, మన వ్యర్థాల నిర్వహణ, శుభ్రత ప్రమాణాలు, సర్వేలో అనుసరించాల్సిన విధానాలపై వివరించారు. ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యం, వ్యర్థాలు వేరు చేయడం, ఆరోగ్య పరిరక్షణ అంశాల్లో సిబ్బంది చురుకుగా వుండాలన్నారుశానిటరీఇన్స్‌పెక్టర్లు,సచివాలయసిబ్బంమెప్మా ఆర్‌పిలు, స్వచ్ఛ మిత్రలు తదితరులు హాజరయ్యారు.

## పాఠశాలకు ఆధునాతన డ్రోన్ వితరణ



**చిత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు చిత్తూరు బివి రెడ్డి పాఠశాల గురువారం ఆధునాతన డ్రోన్‌ను వితరణ చేసింది. ఈ మేరకు బివి రెడ్డి పాఠశాల ఛైర్మన్ సచికేత్ రెడ్డి ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎస్పీ తుషార్ డూడిని కలిసి చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు ఆధునాతన డ్రోన్‌ను బహుకరించారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ పోలీసు శాఖ చేపడుతున్న స్మార్ట్ పోలీసింగ్ కార్యక్రమాలకు బివిరెడ్డి పాఠశాల ఛైర్మన్ సచికేత్ రెడ్డి భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. ఈ మేరకు ఆధునాతన డ్రోన్ డిజెఐ ఎయిర్ 35ను ఎస్పీ తుషార్ డూడి, బివిరెడ్డి పాఠశాల ఛైర్మన్ సచికేత్ రెడ్డిలు చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ డాక్టర్ తరుణ్ పహ్వా, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టకంఠయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ దశల్లో వున్న గ్రంథాలయాలు వేగంగా పూర్తికి చర్యలు

**చిత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రం చిత్తూరులో నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవనంతో పాటు తొట్టంబేడు, వరదయ్యపాళెంల్లో జరుగుతున్న గ్రంథాలయ భవన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆమోదంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఛైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయాల నిధులైన సెస్ వసూలును సకాలంలో పూర్తి చేయాలని, అలాగే పుస్తక నిక్షిప్త కేంద్రాల సంఖ్యను మరింత పెంచడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో నిరుద్యోగ యువతకు ఉపయోగపడే విధంగా వివిధ పోటీ పరీక్షలకు సంబంధించి ప్రత్యేక రిఫరెన్స్ విభాగంను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.జిల్లా గ్రంథాలయసంస్థకార్యదర్శి ఆర్‌విఆర్‌ఎస్‌ఎస్ శర్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే పనులతో దారి మళ్ళింపు

**చిత్తూరుహెల్త్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** చిత్తూరు-పూతలపట్టు రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే లెవల్ క్రాసింగ్ నెం.22 పనులు జరుగుతుండటంతో ప్రజా భద్రత దృష్ట్యా ఈ రహదారిలో ట్రాఫిక్ మళ్ళింపుకు రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు. చిన్నకొత్తూరు గ్రామం పూణేపల్లి కాలనీ మీదుగా వచ్చే ప్రజలు శుక్రవారం నుండి మార్చి 1వ తేదీ వరకు వాహనాలను తాత్కాలికంగా నిలుపుదల చేయనున్నారు. అలాగే ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్ళించి పనులు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయడానికి రైల్వే అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## అదనపు పని భారం తగ్గించండి

**పూతలపట్టు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రాష్ట్రవిలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మండల అధ్యక్షుడు రవి ఉపాధ్యక్షులు రాజగోపాల్ మేరకు తహసిల్దార్ రమేష్ బాబును కలిసి వీఆర్వోలు తమ ఆవేదనను వెల్లబుచ్చుకున్నారు. ఈ సందర్భంగా విఆర్‌ఓలు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ ఉదయం నుండి సాయంత్రం వరకు సచివాలయంలో రెవెన్యూ విధులు మాత్రమే నిర్వహించగలరు సెలవు రోజుల్లో పండగ రోజులలో ఎటువంటి విధులు నిర్వహించలేమన్నారు. ఈ సమస్యలపై పూతలపట్టు మండలంలో పనిచేస్తున్న వీఆర్వో అసోసియేషన్ మండల అధ్యక్షులుని రవి మండల ఉపాధ్యక్షులుగి రాజగోపాల్ జాయింట్ సెక్రెటరీ నాగేంద్రబాబు వీఆర్వోలు తాసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించి తమ ఆవేదనను వెళ్లబుచ్చుకున్నారు.

## ఎంబ్రేడెడ్ జెన్ ఏఐ ల్యాబ్ ప్రారంభోత్సవం



**పూతలపట్టు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పి.కొత్తకోట సమీపంలో ఉన్న వేము ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఆటోనోమస్)లో వేము ఏఐసిటిఐ ఐడియా ల్యాబ్ ఎంబ్రేడెడ్ జెన్ ఏఐ టెక్నాలజీ సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొ. టాటా నరసింగ రావు, ఉపకులపతి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ, విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏఐసిటిఐ సహకారంతో స్థాపించబడిన వేము ఐడియా ల్యాబ్ విద్యార్థులలో సృజనాత్మకత, ఆవిష్కరణ దృక్పథం, స్టార్టప్ ఆలోచనలను పెంపొందించేందుకు ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తుందని తెలిపారు. అదేవిధంగా, ఏడి విఐ గ్రూప్ అఫ్ కంపెనీస్, బెంగళూరు మద్దతుతో ఏర్పాటు చేసిన ఎంబ్రేడెడ్ జెన్ ఏ ఐ టెక్నాలజీ సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల్లో శిక్షణ అందించబడుతుంది. అలాగే కళాశాల ఛైర్మన్ డా. కె చంద్రశేఖర్ నాయుడు గారు మాట్లాడుతూ, విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక రంగాలకు సిద్ధం చేయడం సంస్థ యొక్క ప్రధాన లక్ష్యమని, ఇలాంటి ఆధునిక సదుపాయాలు విద్యా ప్రమాణాలను మరింతగా పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కేంద్రాల ఏర్పాటు ద్వారా వేము ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు భవిష్యత్ టెక్నాలజీలలో నైపుణ్యాలను పెంపొందించుకొని గ్లోబల్ స్థాయిలో ప్రతిభ చాటే అవకాశం పొందుతారని నిర్వాహకులు తెలిపారు.

# రైల్వే కోడూరు డివిజన్

## మంచి ఫలితాలలో శ్రీసాయి బాలాజీకి తిరుగులేదు



***రైల్వే కోడూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*** మంచి ఫలితాలలో విద్యార్థులను ఉన్నత స్థాయికి తేవడంలో శ్రీ సాయి బాలాజీ హై స్కూల్ మంచి పేరును పొంది ఉన్నదని రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి అన్నారు. గురువారం రైల్వేకోడూరు పట్టణం లోని కామిశెట్టి నగరలో ఉన్న శ్రీ సాయి బాలాజీ హైస్కూల్‌ను నూతన స్వంత భవనంలోకి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సాయి బాలాజీ హై స్కూల్ అధినేతలు పోకల బాబు, ఉప్పల పాటి శ్రీనివాసరాజు ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రూపానందరెడ్డి సతీమణి వరలక్ష్మి, ఆయన కుమారుడు సాయి విశాల్ రెడ్డి తోపాటు ప్రముఖ పారిశ్రామికవేత్త సిడి నాగేంద్ర, షిరిడి సాయి కళాశాల ప్రిన్సిపాల్ ఏ.చెంగల్ రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రారంభించిన కాలంలోనే ఫలితాలలో మేటిగా పోటీ పరీక్షలలో మంచి ఫలితాలను సాధించి ఇటు పాఠశాలకు అటు విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి పేరు తేవడంలో సాయి బాలాజీకి తిరుగులేదు అని అదేవిధంగా ఈ దఫ్ఫా పదవ తరగతి ఫలితాల్లో మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు పేరు తేవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, వినోద్, కళ్యాణి, వనజాక్షి, శివకుమారి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ



***పుల్లంపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త*** :పుల్లంపేట మండల వ్యాప్తంగా గురువారం రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపనంద రెడ్డి సతీమణి వరలక్ష్మి పుల్లంపేట మండల తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు ఆధ్వ ర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపి ణీ చేశారు. ఎగవరెడ్డిపల్లికి చెందిన చవాకుల నరసింహులుకు రూ.2,00,547, అరుంధతివాడకు చెంది న రెడ్డి పాక ఉదయ్‌కుమార్‌కు రూ.24,584, గొల్లపల్లికి చెందిన గాడి రామకృష్ణారెడ్డికి 75,236, మిను కూరు అక్షయకు 25,000, కృష్ణయ్యకు 42,595, సీతారాంపేటకు చెందిన పుత్త చిన్న వెంకట సుబ్బయ్యకు 41,250, పుల్లంపేటకు చెందిన సుధాకర్ శెట్టికి 30,900, నూకరమాదేవికి 1,72,860, కొత్తపేట పులిచెర్ల వెంకటవినాయకు 35,1178, దళవాయిపల్లికి చెందిన పకీరమ్మకు 45,541, లింగుట్ల రామకృష్ణయ్య నాయుడుకు 2,52,150, సాదు జయరామయ్యకు 90,777, కొమ్మురు నితీష్ కుమార్‌రెడ్డికి 42,987, రామచంద్రయ్యకు 25,166 రూపాయల విలువ గల చెక్కులను బాధితుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. వెంకట సుబ్బయ్య యాదవ్, లింగుట్ల వెంకటరమణ కృష్ణమ నాయుడు, మల్లు రాజారెడ్డి, పంచగల వెంకట్ మనోహర్ రెడ్డి, పోలి జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

## సంజీవని ప్రాజెక్టును సద్వినియోగం చేసుకోవాలి



**– టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్**

***శాంతిపురం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*** సిఎం చం ద్రబాబునాయుడు కుప్పంలో చేపట్టిన సంజీవని ప్రాజెక్టును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ కోరారు. గురువారం మండల కార్యాలయం లో సంజీవని ప్రాజెక్టు (డిఐఎన్‌సి) గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ప్రాజెక్టులో ఒకసారి రోగి పేరు నమోదు చేసుకుంటే వారి ఆరోగ్య వివరాలు డిజిటల్ రూపంలో భద్రపరచడంతో పాటు అత్యవసర వేళల్లో ప్రముఖ వైద్యులచే చికిత్సలు అ ందించేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. ప్రజల ఆరోగ్య రికార్డులు భద్రంగా ఉంటాయన్నారు. వీటితో పాటు రక్తపరీక్షల వివరాలు సైతం నమోదు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో కార్మిక బోర్డుసభ్యుడు విశ్వనాథ నాయుడు, నేతలు మణి, చంద్ర, మణి, గిరి, రాజేంద్ర, గోపాల్, బసవరాజు, సుబ్రమణ్యం, పెద్దన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గజవాహనంపై విహరించిన కాళబైరవుడు



**తవణంపల్లె, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల కేంద్రం తవణం పల్లెలో ఎత్తైన కొండపై వెలసిన శ్రీకా ళభైరేశ్వరస్వామి ఆలయం లో జరుగుతున్న మహ శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురు వారం కాళభైరవ స్వామి గజవాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షిం చారు. ఈకార్యక్రమానికి తవణంపల్లెకు చెందిన కాణి పాకం రామచంద్రయ్యశెట్టి మనుమళ్ళు ఉభయదా రులుగా వ్యవహరించారు.రాత్రి అలంకార భూషితులైన స్వామివారిని గజవాహనంపై వుంచి వివిధ రకాల వాయి ద్యాలు, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ గ్రామపురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు.ఉత్సవ ఉభయ దారులు, వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షుడిగా దామోదర్



**తవణంపల్లె, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** అఖిల భారత యాదవ మహాసభ తవణంపల్లె మండల అధ్యక్షుడిగా నారసింహనపల్లెకు చెందిన దామోదర్‌యాదవ్ నియమితులయ్యారు. మండల కేంద్రం తవణంపల్లెలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఆనంద్ యాదవ్, జిల్లా అధ్యక్షులు కవిత సురేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో నూతన మండల కమిటిని ఏర్పాటు చేశారు. ఈమేరకు మండల కమిటి అధ్యక్షుడిగా దామోదర్‌యాదవ్‌ను నియమించారు. అలాగే గౌరవాధ్యక్షుడిగా జనార్ధన్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఎం.వాసుదేవన్ యాదవ్, ఉపాధ్యక్షులుగా రాజేంద్రయాదవ్, లోకనాథం యాదవ్, కోశాధికారిగా భాస్కర్‌యాదవ్, కార్యదర్శులుగా బాల ప్రసాద్‌యాదవ్, లవకుమార్ యాదవ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కుపేంద్రయాదవ్‌లను నియమిస్తూ అశోక్ ఆనంద్ యాదవ్ ఉత్వర్వులు జారీ చేశారు.

## ఉద్యాన పంటల సాగు వైపు దృష్టి సారించాలి



**యర్రావారిపాలెం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రైతులు ఉద్యాన పంటల సాగు వైపు దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.దశరథరామిరెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రాయలసీమ, ప్రకాశం జిల్లాల ఉద్యాన పంటల సాగు పెంపుపై 2026-27 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికను చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం ఉద్యాన అధికారి పరిధిలోని రైతు సేవా కేంద్రాల వ్యవసాయ ఉద్యాన సహాయకులు, ఎంపీఈఓ లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో ప్రస్తుతం ఉన్న ఉద్యాన పంటల విస్తీర్ణానికి అదనంగా తక్కువ ఆదాయాన్ని ఇచ్చే సాంప్రదాయ వ్యవసాయ పంటల నుంచి అధిక స్థూల విలువ జోడింపు (జీవీఏ) ఆదాయం వచ్చే ఉద్యాన పంటలు పోత్సహించ వలసిందిగా రైతు సేవ కేంద్రాల సిబ్బందికి సూచించారు. అనంతరం రైతులు ఉద్యాన అధికారుల పరిధిలోని రైతు సేవా కేంద్రాల ద్వారా వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి ఎన్.ఆసియా, వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్టర్ నెంబర్ నమోదు చేసుకోవాలి



**యర్రావారిపాలెం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** యర్రావారిపాలెం మండలంలోని రైతులు ఫార్మర్ రిజిస్టర్ నెంబర్‌ను తప్పని సరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని ప్రపూర్ణ తెలిపారు. గురువారం రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులకు ఫార్మర్ రిజిస్టర్ నెంబర్ నమోదు ప్రక్రి యపై సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండలంలో ఇంకా 932 మంది రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్టర్ నెంబర్ ను నమోదు చేసుకోలేదని తెలిపారు. కావున మిగిలిన తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఫార్మర్ రిజిస్టర్ నెంబర్ నునమోదుచేసుకోవాలనుకునేరైతులుఆధార్‌కార్డు, భూమి పట్టాదారు పాస్ పుస్తకం, వన్‌బిపత్రంనకలుతో పాటు ఆధార్‌లోలింక్‌అయినమొబైల్‌నెంబర్‌నుతీసుకొనిసమీపరైతుసేవాకేంద్రాల నుసంప్ర దించాలని కోరారు.

## గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఏకగ్రీవం



**పులిచెర్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పులిచెర్ల తహసి ల్దార్ కార్యాలయంలో గురువారం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గ్రామ రెవెన్యూ అధికారుల మండల అధ్యక్షు లుగా 102 ఈ రామి రెడ్డి గారి పల్లి విఆర్‌ఓ శ్రీనివా సులు, ఉపాధ్యక్షులుగా మంగళంపేట విఆర్‌ఓ భాస్కర్, కార్యదర్శిగా కల్లూరు 1 విఆర్‌ఓ మౌనిక, కోశాధికారిగా అ య్యా వాండ్లపల్లి వి ఆర్ ఓ మహే ష్, సంయుక్త కార్యదర్శిగా వెంకట దాసరి పల్లి వి ఆర్ ఓ సుబ్బ రామయ్య అలియాస్ మణి, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూతహసిల్దార్ జయసింహ రెవెన్యూ అధికారుల సహకారంతో మండలంలో భూ సమస్యల పరిష్కారానికి. చిత్తశుద్ధితో కృషి చేస్తామని విఆర్‌ఓల సంక్షేమానికి సంఘం తరపున ముందుంటామని అన్నారు.

## 28 అపోలోలో సైన్స్ ఎగ్జిబిషన్

**చిత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ దినోత్స వంను పురస్కరించుకుని చిత్తూరు ది అపోలో యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28న స్కూల్ స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనా ఆసక్తి పెంపొందించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. యువ ఆవిష్కర్తలు తమ వినూత్న ఆలోచనలు, శాస్త్రీయ నమూనాలను ప్రదర్శించడానికి ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి విభాగంలో ఉత్తమ ప్రాజెక్టులకు రూ.5 వేలు, రూ. 3 వేలు, రూ.2 వేలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వుంటాయన్నారు.

## రైతు గుర్తింపు సంఖ్య నమోదు తప్పనిసరి



చిట్వేలి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ప్రభుత్వం నుంచి వచ్చే బహుళ ప్రయోజనాలను నేరుగా పొందడానికి ప్రతి రైతు (యూనిక్యు ఐడి) గుర్తింపు సంఖ్య నమోదును తప్పనిసరిగా కలిగి ఉండాలని వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. గురువారం తాను మాట్లాడుతూ ఆధార్‌కార్డు బ్యాంకు అకౌంటు, 1బి లేదా పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్ కాపీలను సంబంధిత గ్రామ వ్యవసాయ లేక ఉద్యాన శాఖ అధికారికి అందజేయాలన్నారు. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యతో పీఎం కిసాన్, రైతు భరోసా వంటి ప్రభుత్వ సహాయాన్ని నేరుగా పొందవచ్చన్నారు. అంతేకాక సబ్సిడీలు,పంట రుణాలు,ఇన్సూరెన్స్ ఫలితాలు, ఆధారిత సలహాలను రైతులు స్వయంగా పొందడానికి వీలు కలుగుతుందని తెలిపారు. డిజిటల్ సేవలు, పారదర్శకతతో కూడిన రైతు గుర్తింపు సంఖ్యను పొందడానికి మండల పరిధిలోని ప్రతి రైతు ఫిబ్రవరి చివరిలోపలతమ సమీప రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలని ఏవోసుధాకర్‌తెలియ పరిచారు.

## దేశ చరిత్రలో గొప్ప యోధుడు శివాజీ.



***చిట్వేలి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:*** నేటి పాలకులకు ఆదర్శంగా నిలిచే మరాఠీ చక్రవర్తి ఛత్రపతి శివాజీ భారతదేశ చరిత్రలో గొప్పయోధుడని పలువురు వక్తలు అన్నారు. గురువారం బ్రాహ్మణ వీధిలోని ఆంజ నేయ స్వామి దేవాలయంలో ఛత్రపతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 17వ శతాబ్దానికి చెందిన శివాజీ క్రమశిక్షణతో కూడిన సైన్యాన్ని ఏర్పాటు చేసి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి స్వరాజ్యాన్ని ఏర్పరిచిన ఘనత ఆయనదని అన్నారు. రాజనీతిజ్ఞత, దూర దృష్టి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగించిన శివాజీ నేటి పాలకులకు ఆదర్శమని ఆయన కీర్తిని కొనియాడారు. ఆయన గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉన్నదని గుర్తు చేశారు. కార్యక్రమంలో వెంకటేష్,నరసింహ, రమణా రెడ్డి,శివా రెడ్డి,సుబ్రమణ్యం రెడ్డి,నర సింహులు, హజరత్, వెంకటసుబ్బయ్య, శివ,వాసు మరియు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధితో ప్రజలకు ఆర్థిక భరోసా

రామకుప్పం,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రజలకు సీఎం సహాయ నిధితో ఆర్థిక భరోసా ఇస్తోందని టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి అన్నారు. గురువారం రామకుప్పం, బందార్లపల్లి పంచాయతీల్లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఇందులో భాగంగా బాబు, సునందమ్మ, ఇమాంబి, బాబు ప్రసాద్‌లకు 4,32,300 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీతాపతి, మైనార్టీ జిల్లా నేత సలాం సాబ్, క్లస్టర్ ఇంచార్జ్ రవి రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ మునిరెడ్డి, ఆస్పత్రి డైరెక్టర్ విజయ రెడ్డి, నేతలు ఆనందప్ప, బాలరాజు, సుబ్రి, మురళి, మురళీమోహన్,అల్లి శీన, ఆదిల్, మంజునాథ్, రమేష్‌రెడ్డి, చాంద్ బాషా, చలపతి లు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ప్రైవేటు కళాశాల బస్సులో మంటలు!

***పలమనేరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*** పట్టణంలోని మదనపల్లె రోడ్డులో ఓ ప్రైవేటు కళాశాలకు చెందిన బస్సులో మంటలు వ్యాపించాయి. డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది. బస్సులోని విద్యార్థులు క్షేమంగా బయటపడ్డారు. గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో కళాశాల వదిలిన తర్వాత విద్యార్థులను ఇళ్ళకు తీసుకు వెళ్ళడానికి బస్సు బయలు దేరింది. కొంతదూరం వెళ్ళే సరికి ఇంజన్‌లో మంటలు వచ్చాయి. చూస్తుండగానే మంటలు వ్యాపించడంతో విద్యార్థులు అరచి కేకలు వేశారు. డ్రైవర్ బస్సు నిలిపే సరికి బస్సు దిగి కళాశాలకు చెందిన మరో బస్సులో వెళ్ళారు. ఎలాంటి ప్రమాదం లేకుండా విద్యార్థులు క్షేమంగా బయటపడడంతో అందరూ హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.

## వైభవంగా ఛత్రపతి శివాజీ శోభాయాత్ర



**పలమనేరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ శోభాయాత్ర పలమనేరులో గురువారం ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. లయన్స్‌క్లబ్ ఆవరణ నుండి పూల రథంపై శోభాయాత్ర బయలు దేరింది. మదనపల్లె రోడ్డు, బజారువీధి, రంగాపురం, ఎద్దులసంతవీధి, గంగమ్మ గుడి వీధి, ఎంబిటి రోడ్డు మదనపల్లెరోడ్డు మీదుగా లయన్స్‌క్లబ్ చేరుకుంది. భారతమాత, ఛత్రపతి శివాజీ బ్యానర్లతో జైబోలో బార్‌తమాతాకి, ఛత్రపతి శివాజీ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. బ్యాండు వాయిద్యాలు, పిల్లన గ్రోవులు, బాణసంచా కాల్పులతో యాత్ర సాగింది.

## రెండు స్కూటర్లు ఢీ ...ముగ్గురికి గాయాలు



**చౌడేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రెండు స్కూటర్లు ఢీకొని ముగ్గురు గాయాలపాలైన సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. మదుకూరు-కందూరు ప్రధాన రహదారిలో మద్దిమాను అటవీ ప్రాంతం నందు ఎదురెదురుగా వస్తున్న రెండు స్కూటర్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పెద్దపంజాని మండలం ముత్తుకూరు రమేష్ (45), పుంగనూరు మండలం ఆరడిగుంట జయకుమార్ (42), సోమల మండలం ముద్దేపల్లి బాలసుబ్రమణ్యం(38)లకు గాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని 108సేవల ద్వారా స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వారిలో రమేష్, జయకుమార్‌ల ఆరోగ్య పరిస్థితి విషమంగా వుండటంతో ముగ్గురినీ అదే వాహనంలో మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## గురువారం పూజలందుకొన్న షిర్డీసాయిబాబా



***చౌడేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*** స్థానిక షిర్డీసాయిబాబా ఆలయంలో స్వామికి గురువారం పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రధానార్చకుడు పృద్వీనవీన్ ఆధ్వర్యంలో ఉదయాన్నే షిర్డీసాయిబాబాకు పలు రకాల పుష్పాలు, వివిధ పానీయాలతో సాంప్రదాయబద్దంగా అభిషేకం అనంతరం అలంకరణ గావించారు. కాగడా హారతితో ఆలయం బాబా నామస్మరణతో మార్మోగింది. విశేష సంఖ్యలో వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు, ఉభయదారులచే పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు.

## పన్నుల చెల్లించి అభివృద్ధికి సహకరించాలి : డిఎల్‌పిఓ



**చౌడేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సకాలంలో పన్నులు చెల్లించి పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని అన్నమయ్య జిల్లా డిఎల్‌పిఓ నాగరాజ కోరారు. మేజర్ పంచాయతీ, మండల కేంద్రమైన చౌడేపల్లిలో గల మొండి బకాయిల వసూళ్ళకు ఆయన క్షేత్ర స్థాయిలో వెళ్ళారు. పంచాయతీల్లోని గ్రామీణాభివృద్ధి ఆయా పంచాయతీల్లోని అన్ని రకాల పన్నుల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సకాలంలో చెల్లించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలీలామాధవి, ఇఓఆర్డీ మహేష్, పంచాయతీ కార్యదర్శి శివ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో చక్కటి ఆరోగ్యం సాధ్యం



**– బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్**

**కుప్పం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** విద్యార్థులకు క్రీడలతో చక్కటి ఆరోగ్యం సాధ్యమని బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. కుప్పం డిగ్రీ కాలేజ్‌లో వార్షిక క్రీడోత్సవాలను ఘన ంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదిగితే ఉద్యోగావకాశాలు సైతం లభిస్తాయన్నారు. కాలేజ్ వైస్ ఛైర్మన్ సాగర్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ చూపాలని సూచించారు.కార్యక్రమంలో కాలేజ్ ఛైర్‌పర్సన్ శాంత నాగరాజ్, ప్రిన్సిపాల్ సుధారాణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్బన్ కాలనీలో నూతన డ్రైన్ల నిర్మాణం



**కుప్పం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధి అర్బన్ కాలనీలో ప్రజల సౌకర్యార్థం నూతన డ్రైనేజీల నిర్మాణ పనులకు గురువారం తెదేపా నేతలు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో కుప్పం పట్టణంలో అవసరమైన చోట్ల ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడం జరుగుతోందన్నారు. సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలతో పాటు ఎల్ఇడి లైట్ల వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ సుధీర్,మాజీ సర్పంచ్ డికెపల్లి మణి, కౌన్సిలర్ వేలు, కార్పోరేషన్ డైరెక్టర్ తిరుమగళ్,ఎఎంసి డైరెక్టర్ ఇరా ఫ్రెన్, నేతలు సోమశేఖర్, బాబు, కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కుప్పం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను కుప్పం పట్టణంలో ఘన ంగా నిర్వహించారు. ఈసందర్భంగా శివాజీ చిత్రపటానికి నేతలు పూజలు చేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శివాజీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వడివేలు, చంద్రశేఖర్, చిరువ్యాపారుల సంఘ అధ్యక్షుడు మంజు తదితరులు పాల్గొన్నారు.

***సామగుట్టపల్లిలో :*** సామగుట్టపల్లి జడ్పీహైస్కూల్‌లో ఛత్రపతి శివాజీ జయంతిని నిర వ్రహించారు. ఈసందర్భంగా శివాజీ చిత్రపటంకు పూజలు చేశారు. హెచ్‌ఎం మంజునాథ్, తెలుగు ఉపాధ్యాయులు గాలి సురేష్ శివాజీ జీవిత చరిత్రను వివరించారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచారు. దీన దయాళ్, గిరిజకుమారి, విజయనిర మ్మల, హిమజకుమారి, కిరణ్, గాయత్రీదేవి పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో నీలగిరి తోట దగ్ధం



పుంగనూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మండలంలో భీమగానిపల్లి సమీపాన నీలగిరితోట గురువారం అగ్నిప్రమాదంకు గురైంది. మధ్యాహ్నం అగ్ని ప్రమాద వార్త వచ్చింది వెంటనే కేంద్రాధికారి సుబ్బరాజు ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని యజమాని రేణుకారాధ్య తండ్రికు చెందిన నీలగిరి తోటను సెల్ఫ్ ట్యాంక్ సహాయంతో మంటలను పూర్తిగా పార్టీ వేయడం జరిగినది. ఈ ప్రమాదంలో సుమారు రూ.50 వేలు నష్టం వాటిల్లి ఉంటుందని భావిస్తున్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

వి.కోట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: వి.కోటలోని జెడ్‌పిహెచ్‌ఎస్ బాయ్స్ హై స్కూల్లో విద్యార్థులకు డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వి.కోట సీఐ, ఇద్దరు లీనివీలు పాల్గొన్నారు. ప్రసంగంలో సిఐ సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక దుష్పరిణామాలను వివరించి, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు తమ చదువుపై దృష్టి పెట్టి,మంచి అలవాట్లు అలవరుచుకుని ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యావతి,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

మండల పరిధిలోని చింతమాకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీపీ యువరాజ్ గురువారం భూమి పూజ నిర్వహించారు.ఇటీవల పాఠశాల ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు ఎంపీపీ యువరాజును కలిసి పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

## అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా బడ్జెట్



తడ,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : విజన్ 2047 లక్ష్యంతో నవ్యాంధ్రను దేశంలోని అగ్రగామిగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టితో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సామాజిక న్యాయం పాటిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారని రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన్ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బడ్జెట్‌తో సువర్ణ అధ్యాయం మొదలైందని అభివృద్ధి సామాజిక న్యాయం దూరదృష్టితో బడ్జెట్ ప్రవేశ పెట్టారన్నారు. దూరదృష్టితో బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి అనుకూలమైన బడ్జెట్ గా రాష్ట్ర బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన్ పేర్కొన్నారు. రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మన్ పళని, ఏఎంసి డైరెక్టర్ బొమ్మన్ ఏకాంబరం, జయపాల్, దేశప్పన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాస దీక్షలు ఘనంగా ప్రారంభం

నాయుడుపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్‌మాస ఉపవాస దీక్షలను గురువారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని జామియా మసీదు వద్ద గురువారం సాయంత్రం ఇఫ్తార్ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉపవాసాలు ఉన్న అనేకమంది ముస్లిం సోదరులు మసీదు వద్దకు చేరుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందును స్వీకరించారు. అదేవిధంగా ప్రతిరోజు మసీదుల వద్ద ఇఫ్తార్ విందులను నిర్వహించే విధంగా ఆష్, పండ్లను సిద్ధం చేస్తున్నారు.

## ధైర్య సాహసాలు కలిగిన మహోన్నత వ్యక్తి చత్రపతి



వెంకటగిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: చత్రపతి శివాజీ మహారాజ్ ధైర్య శాస్త్రాలు కలిగిన మహోన్నత వ్యక్తిని వక్కలు అన్నారు. చత్రపతి శివాజీ 397వ జయంతి సందర్భంగా వాకర్స్ క్లబ్ వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ స్వతంత్ర సమర యోధులు, హిందువ సామ్రాజ్య వ్యవస్థాపకులు తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో ఆయన ప్రాణాల కూడా బలంగా పెట్టారని తెలిపారు. యువత ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు

వెంకటగిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: ఆదర్శ పాఠశాల నందు 2026-27 విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో విద్యార్థినీ విద్యార్థులను చేర్చుకొనుటకు ప్రవేశ పరీక్షకుగాను ఈనెల 23వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.తులసి జ్యోతి తెలిపారు. ఆన్లైన్‌లో మార్చి 31వ తేదీలోగా ప్రవేశ రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. వెంకటగిరి మోడల్ స్కూలులో ఏప్రిల్ 12వ తేది ప్రవేశ పరీక్ష నిర్వహించబడతాయని తెలిపారు. ప్రవేశ పరీక్షకు సంబంధించి ఫలితాలను, మెరిట్ లిస్టును ఏప్రిల్ 27న విడుదల చేసి, పూర్తి ఎంపిక జాబితాను అదే రోజు ప్రకటిస్తామని చెప్పారు. ఎంపికయిన విద్యార్థినీ విద్యార్థులు విద్యా సంవత్సరం ప్రారంభం నుండే మోడల్ స్కూల్ తరగతులకు హాజరు కావాలని చెప్పారు. ఇతర వివరాలకు పాఠశాల పనివేళల్లో 8333066000 నంబరును సంప్రదించాలి కోరారు.

## బేరివారిమండపం వద్ద 'నాగవల్లి'

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)



శ్రీకాళహస్తీశ్వరాయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రతి ఒకటీ ప్రత్యేకతే. సంప్రదాయాలు, సంస్కృతికి తార్కాణమే. వివాహ వ్యవస్థకు సంబంధించి పూస గుచ్చినట్లు భావి తరాలకు మార్గదర్శకంగా నిర్వహిస్తున్నారు. కళ్యాణోత్సవం రోజు వివాహ వ్యవస్థను యువతకు మార్గదర్శకం కాగా గిరి ప్రదక్షిణలో బేరివారి మండపం వద్ద 'నాగవల్లి కార్యక్రమం 'గమనించదగ్గది. వివాహం అయిన మూరో రోజు 'పుట్టింటి నుంచి నల్లపూసల్ని'అందించే సంప్రదాయం ఉంది. ఈ మేరకు గురువారం స్వామి అమ్మవార్లు గిరిప్రదక్షిణకు వెళ్ళు సమయంలో బేరివారి మండపం వద్ద ఆపి నాగవల్లి నిర్వహించారు. స్వామి అమ్మవార్లతో పాటు ఉభయదారులు బియ్యపు కృష్ణారెడ్డి, శాసనసభ్యుడు మధుసూదనరెడ్డి,ఆకర్షరెడ్డి, పవిత్రారెడ్డిలు వెంటరాగా మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు వెంటరాగా ఉత్సవం కన్నుల పండువగా మారింది. ఇక్కడ ఆలయ ఉపప్రధానార్చకులు సంబంధం గురుకుల్ సంఘం వారు అందించిన నల్లపూసల్ని అందించగా మరో ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్ అమ్మవారి మెడలో ధరింపజేశారు. ఉభయదారులకు స్వామిఅ మ్మవార్ల తీర్థ ప్రసాదాల్ని అందించారు.

## గిరి ప్రదక్షిణలో నటి శ్రీయ



(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన గిరి ప్రదక్షిణలో 'సినీ నటి శ్రీయ' ప్రత్యేకా కర్షణగా మారింది. ఉదయం ఆమె శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.వారికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, ధర్మకర్తల మండలి సభ్యురాలు కోలా వైశాలి స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఆమెకు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనం అందించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న ఆమెకు దర్శనానంతరం వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. దర్శన ఏర్పాట్లును డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనంలు పర్యవేక్షించారు. ఆలయ ప్రాధాన్యతను కోలా ఆనంద్ వివరించారు.

## భక్తులను ఆకట్టుకున్న యోగ-నాట్యసమ్మేళనం



(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధూర్జటి కళా ప్రాంగణంలో గురువారం ఉదయం సాన్విత సూర్యకుమార్ ప్రదర్శించిన 'యోగ-నాట్య సమ్మేళనం' భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంది. ఆధ్యాత్మికతకు కళారూపాల సౌందరాన్ని జోడిస్తూయోగ నాట్యం కలపి వినూత్న కార్యక్రమాలు ప్రత్యేకంగా మారాయి. మాస్టర్ లావణ్య శిష్యబృందం యోగాసనాలు నృత్యభంగిమలతో సమన్వయం చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా అద్భుత ప్రదర్శన అందించిన చిన్నారులను బోర్డు సభ్యుడు దండి రాఘవయ్య, మాస్టర్లను కళాకారులను సత్కరించారు.

## ఎదురుసేవలో జనం జనం



(శ్రీకాళహస్తి - ప్రభాతవార్త)

సాధారణంగా స్వామి అమ్మవార్లు గిరిప్రదక్షిణం అంటే ఆలస్యం జరిగేది.అయితే ఈ ఏడాది గిరిప్రదక్షిణంలో ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి, ఉభయ దారు మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. గ్రామాల్లో భక్తుల సేవల్ని అందుకుంటూ స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణ సాగింది. తెలుగుగంగ రామాపురం రిజర్వాయర్ సమీపంలోని అంజూరువారి మండపం వరకు వెళ్ళటంతో మోతకూలీలు కూడా పరుగులు తీసారు.



ఎదురుసేవకు శ్రీ శుకబ్రహ్మాశ్రమం సమీపంలో ఏర్పాటు చేసారు. ఎలాంటి వినోదాలకు అవకాశం లేని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు ఏదేని ఉత్సవాల్లో ఎంతో ఆనందోత్సాహాలతో పాల్గొనటం జరుగుతోంది. ఎదురసేవ మండపం వద్ద స్వామి అమ్మవార్లను సుమారు గంట పాటు ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.డెప్యూటి ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి హాజరై పూజలు నిర్వహించారు.

## నేడు తీర్థా వారి -ధ్వజావరోహణం,వసంతోత్సవం

రాత్రి : సింహావాహనం -కామధేను వాహనం

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ఉదయం స్వామి అమ్మవార్ల ధ్వజావరోహణ కార్యక్రమం నిర్వహించ నున్నారు. ధ్వజారోహణం లాగే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మొదట త్రిశూలాన్ని, పంచమూర్తుల్ని పట్టణంలో ఊరేగిస్తారు. దీనిని దేవరాత్రి అంటారు. ఉదయం కేడిగం వాహయంలో స్వామి అమ్మవార్లు దర్శనమిస్తారు.రాత్రి సింహాసనం, కామధేను వాహనాల్లో స్వామి అమ్మవార్ల దర్శనమిస్తారు. సన్నిధి వీధిలోని జలవినాయక ఆలయం వద్ద వెలసిన వసంత మండపం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇక్కడ స్వామి అమ్మవార్లకు షోడషాభిషేకాలు నిర్వహిస్తారు.ఆలయంలో ధ్వజవరోహణ కార్యక్రమాలు జరుగుతాయి.

## హనుమంత వాహనంపై ప్రసన్న వెంకటేశ్వరుని రాజసం

(శ్రీకాళహస్తిరూరల్-ప్రభాతవార్త)



శ్రీకాళహస్తి మండలం తొండమాన్‌పురంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం హనుమంతు వాహన సేవలను నిర్వహించారు. ఆలయ అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేసారు. టిటిడి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఆలయంలో వైష్ణవ సంప్రదాయ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అంతేకాక టిటిడి నుంచి ప్రసాదాలను కూడా పంపుతున్నారు. ఈ కార్యక్రమాలను సూరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్,టెంపుల్ ఇన్స్పెక్టర్ సుధీర్, అర్చకులు బాబు,రమణస్వామిలు వెంటరాగా గ్రామోత్సవం కన్నుల పండువగా సాగింది.

## అంగరంగ వైభవంగా రథోత్సవం



బంగారుపాళ్యం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వయంభూ శ్రీ మొగిలీశ్వరుడు గురువారం రాత్రి బ్రహ్మరథంపై ఊరేగారు. వివిధ పుష్పాలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించిన బ్రహ్మరథంపై స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వుంచి ఊరేగించారు. ఉదయం మూల విరాట్ స్వామి, అమ్మవార్లకు ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. రాత్రి అత్యంత వైభవంగా బ్రహ్మ రథోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టారు. వివిధ పుష్పాలతో అలంకరించిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాల నడుమ బ్రహ్మరథంపై వుంచి ఊరేగింపు చేపట్టారు. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా బెంగళూరుకు చెందిన ఆక్స్‌ఫర్డ్ డెంటల్ కళాశాల యాజమాన్యం రమేష్‌రాజు కుటుంబీకులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త ఎంబి విజయకుమార్, ఇఒ మునిరాజు తదితరులు పాల్గొనగా బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## ప్రతి టిడిపి కార్యకర్త 'మై టిడిపి' యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి : గంజి మాధవయ్య



పుత్తూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా తమ మొబైల్ ఫోన్లలో విధిగా మై టిడిపి యాప్‌ను డౌన్ లోడ్ చేసుకో వాలని రాష్ట్ర పద్మశాలి కార్పొ రేషన్ డైరక్టర్ గంజి మాధవయ్య పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ ఆదేశాల మేరకు గురువారం పుత్తూరులో స్టేట్ టు బూత్, ప్రతి సమాచారం, లీడర్ టు క్యాడర్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఐటి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రతి టిడిపి కార్యకర్తకు ఉపయోగపడేలా ఈ యాప్‌ను రూపొందించినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వ పథకాలు, పనులకు సంబంధించిన వివరాలు మొత్తం ఈ యాప్‌లో తెలుస్తాయన్నారు. పార్టీ, ప్రభుత్వానికి సంబంధించిన వార్తలు, సమగ్ర సమాచారం మైటిడిపి యాప్‌లో అందుబాటులో వుంటుందని, కార్యకర్తలు తమ సమస్యలను ఈ యాప్ ద్వారా అధిష్టానానికి తెలియజేయవచ్చని వివరించారు. పార్టీ కోసం క్యాడర్ చేసిన ప్రతి పని, సోషల్ మీడియా ద్వారా గ్రౌండ్ లెవల్‌లో యాక్టివిటీస్ అన్నీ అధిష్టానానికి తెలుస్తాయన్నారు. అందువల్ల ప్రతి కార్యకర్త ముఖ్యంగా కుటుంబ సాధికార సారధులు, బూత్ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, అనుబంధ విభాగాల ప్రతినిధులు ఈ యాప్‌ను తప్పనిసరిగా తమ ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి పుత్తూరు రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరవ బాలాజీ, హేమంత్, తడుకు సింగిల్ విండో అధ్యక్షుడు కరుణా యాదవ్, మార్కెట్ కమిటీ డైరక్టర్ పి.బాబునాయుడు, మాజీ ఎంపిటిసిలు ఆది మందడి, కోట గజపతి, మాజీ సర్పంచ్ వాజ్‌పేయినాయుడు, నాయకులు సుధాకర్‌నాయుడు, రాజేంద్ర నాయుడు, మోహన్, గంగాకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భాగవతుల జయలక్ష్మికి సన్మానం



తిరుపతి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: తిరుపతిలో అంకాల పరమేశ్వరి ఆలయ పాలకమండలి సభ్యురాలిగా నియమితులైన భాగవతుల జయలక్ష్మికి ఆత్మీయ సన్మానం లభించింది. కళాకారులు, విశ్రాంత ఉపాధ్యాయులు కస్పా పద్మనాభం ఆధ్వర్యంలో పలువురు కళాకారులు భాగవతుల జయలక్ష్మిని దుశ్శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అంకాల పరమేశ్వరి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, పోలే జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఘట్టమనేని జయకృష్ణ సినిమా షూటింగ్

-భక్తి నగరములో సినీ సందడి



తిరుపతిరూరల్, ఫిబ్రవరి19 ప్రభాతవార్త: సినీ ప్రపంచంలో మరో వారసుడి ఎంట్రీకి వేదికగా నిలుస్తున్న శ్రీనివాసమంగాపురం చిత్రం షూటింగ్ తిరుపతి, తిరుపతి పరిసరాల్లో సందడిగా కొనసాగుతుంది. గురువారం పేరూరు, తిరుపతి ఆర్టీసి బస్టాండ్ పరిసర ప్రాంతాలలో హీరో, హీరోయిన్‌పై కొన్ని సన్నివేశాలు చిత్ర యూనిట్ కొన్ని సన్నివేషాలు చిత్రీకరించారు. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబానికి చెందిన యువ హీరో జయకృష్ణ ఘట్టమనేని నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు అజయ్‌భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. భక్తి క్షేత్రం తిరుపతి పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరగడంతో స్థానికంగా పెద్ద సంఖ్యలో అభిమానులు ప్రేక్షకులు షూటింగ్ చూడటానికి తరలివచ్చారు. ముఖ్యంగా శ్రీనివాసమంగాపురం ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని కథ సాగుతుండటంతో ఆ ప్రాంతపు వాతావరణం, సంస్కృతి ప్రతిబింబించే సన్నివేశాలను చిత్ర బృందం చిత్రీకరిస్తుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటీ రవీనా టాండన్ కుమార్తె రాషా టాండన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో భావోద్వేగభరితమైన ప్రేమ కథగా ఉండనున్నదని సమాచారం.

## మసీదుల్లో ముస్లింల సామూహిక 'ఇఫ్తార్'



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని 18 మసీదుల్లో గురువారం ముస్లింలు సామూహిక ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షలకు ఈ సారి అనూహ్య స్పందన ఉంది. ఈ ఏడాది మసీదుల్లో కొత్త కమిటిల్లో యువకులు న్నారు. వారు ధార్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రధాన్యత ఇస్తున్నారు. అంతేకాక గురువుల ఆధ్యాత్మిక చింతన ఉపన్యాసాలతో చైతన్యం వచ్చిందని చెప్పవచ్చు,ఈ నేపథ్యంలో ఈ ఏడాది మసీదులు కిట కిటలాడుతున్నాయి. ఉపవాసదీక్షలు పాటించటంలోనూ, ఇఫ్తార్ విందులకు విశేష సంఖ్యలో ముస్లిం సోదరులు హాజరౌతున్నారు. శ్రీకాళహస్తిలోని మసీదుల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు భక్తి భావం ఉట్టిపడుతుంది. మసీదుల్లోఇఫ్తార్ విందుకు ఆయా మసీదుల కమిటిలో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.పట్టణంలోని 18 మసీదుల్లో ఇఫ్తార్ ఏర్పాట్లు చేసారు. ఒక్క ఆష్ మాత్రమే కాకకుండా ఇళ్ళ నుంచి డ్రైఫ్రూట్స్‌తో పాటు నేడు అందుబాటులో ఉన్న పండ్లను ఇఫ్తార్‌కు పంపుతున్నారు. సామూహికంగా కూర్చొనిఆహారాన్ని ముందు పెట్టుకొని అల్లాహ్ వద్ద తాము చేసిన తప్పులను క్షమించమని కోరుతూ, కరుణా కటాక్షాలను ప్రసాదించాలని వేడుకుంటున్నారు. ఉదయం నుంచి ఉపవాసదీక్షలను క్రమశిక్షణతోనూ, భక్తి భావంతో ఆచరించి సాయంత్రం అల్లాహ్ వద్ద మోకరిల్లి ప్రార్థిస్తే తప్పక ఆమోదిస్తారని నమ్మకంతో దీక్షలను ఆచరిస్తున్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## కాపులూరు ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్ నిర్మాణం



నాయుడుపేట,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మండలంలోని కాపులూరు ఎస్టీ కాలనీలో సులూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ,మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాపులూరు చక్రపాణి సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. గత అనేక ఏళ్లుగా కాపులూరు ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు లేకపోవడంతో చిరుజల్లులకే వీధి రోడ్లు బురదమయంగా తయారై తాము ఇబ్బందులు పడేవారమని కాలనీవాసులు తెలియజేశారు.

## ట్రేడ్ లైసెన్స్ దారులు రెన్యువల్ చేసుకోవాలి

వెంకటగిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రేడ్ లైసెన్స్ దారులు ఈనెల 28వ తేదీ లోపల రెండవ చేసుకోవాలని ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ సాంబశివయ్య తెలిపారు. మార్చి నెల ఒకటో తేదీ నుండి 25 అపరాధ రుసుము కట్టవలసి ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ట్రేడ్ లైసెన్స్‌దారులు వినియోగించుకోవాలని చెప్పారు. దుకాణదారులందరూ కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

## పెళ్లకూరులో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు





పెళ్లకూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మండలంలో స్థానికంగా ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు మండల లీగల్ సర్వీస్ కమిటీ నాయుడుపేట వారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సును గురువారం నాడు నిర్వహించారు. నాయుడుపేట సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పి.మీనాక్షి సుందరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ న్యాయవిజ్ఞాన చైతన్య సదస్సులో ఆమె మాట్లాడుతూ ఈ విజ్ఞాన సదస్సు ద్వారా ప్రజల్లో విద్యార్థుల్లో చట్టాలు నాయిస్థానాల పట్ల అవగాహన కలిగిస్తూ చైతన్య పరచడం దీని యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చెంచులక్ష్మి, వంశి, మోహన్, రవి, బాలసుబ్రమణ్యంతో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాల్లో అధికారులు పరిశీలన



వాకాడు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: మండలంలో దుగరాజపట్నం గ్రామంలోని గురువారం రొయ్యలు గుంట ఆక్వా పొల్యూషన్ ఉంటుందని వాకాడు తాసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎప్టిఓరెడ్డి నాయక్, అగ్రికల్చర్ అధికారి దీపను రైతులు కలిశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పరిశీలించి న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## గిరి ప్రదక్షిణలో గ్రామీణ బ్యాంక్ సేవలు



తొట్టంబేడు,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: గిరిప్రదక్షణలో పలు సంస్థలు సంఘాలు తమ సేవలను అందించారు.గురువారం గిరి ప్రదక్షిణలో భక్తుల సేవార్థం ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ ఎస్ కామేశ్వరరావు సూచనలతో తొట్టంబేడు, శ్రీకాళహస్తి, పానగల్ బ్రాంచిలు సంయుక్తంగా ప్రత్యేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు 10వేల మజ్జిగ పాకెట్లుతో పాటు 5వేల నీళ్ళ బాటిల్స్‌ను భక్తులకు అందించారు.ఈ కార్యక్రమాల్లో బ్రాంచి మేనేజర్ ఎం.వి రమణయ్య, ప్రతాప్ కుమార్, బి.నరేష్,అసిస్టెంట్ మేనేజర్ ఆశోక్‌గాంధీ, పవన్,సోనిక బ్యాంకు సిబ్బంది శ్రీనివాస్ ప్రసాద్ రమేష్,కదూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నగరిలో రూ. 5 కోట్లు దాటిని ముఖ్యమంత్రి సహాయ నిధి



పుత్తూరు (నగరి), ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : పేదలకు వైద్య ఖర్చులను తీర్చడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఇప్పటి వరకూ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ నగరి నియోజకవర్గంలో 587 మందికి రూ. 5,05,00,582 కోట్ల రూపాయ లను ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందించారు. నియోజకవర్గంలో తన వద్దకు వచ్చే పేదలకు పార్టీలకతీతంగా సహాయ నిధి చెక్‌లు పంపిణీ చేస్తున్నారు. గత ప్రభుత్వంలో మంజూరు కానటువంటి బిల్లులను కూడా ప్రస్తుత ప్రభుత్వంలో మంజూరవుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి దివంగత నాయకుడు గాలి ముద్దుకృష్ణమనాయుడు నగరి నియోజకవర్గంలో రికార్డ్ స్థాయిలో ముఖ్యమంత్రి సహాయ నిధి అందించి పేదలకు సాయం చేశారని తెలిపారు. ఆయన అడుగు జాడల్లో తాను కూడా బిల్లులు మంజూరు చేయిస్తున్నట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల వైద్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఈ నిధి వల్ల ఆరోగ్య ఖర్చుల కోసం అప్పుల పాలవకుండా అనేక మంది పేదల జీవితాలు కుదుటపడ్డాయన్నారు. తన ద్వారా వెళ్లిన విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పేదలకు వైద్యం కోసం ఆర్థిక సాయం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు



తిరుచానూరు,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని గురువారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.వీరిలో ప్రతాప్ సి.రెడ్డి, అపోలో హాస్పిటల్స్ చైర్మన్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రంగ రామానుజ జీయర్ స్వామి తమిళనాడులోని ఆళ్వార్ తిరునగరికి చెందిన వీరు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అధికారులు ప్రసాద్, చలపతి గార్లు వీరికి ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం వారికి తీర్థప్రసాదాలను అందజేశారు.

స్వరాజ్య సాధనలో

## చత్రపతి శివాజీ ఆదర్శం -బిజెపి నేతలు



తిరుపతి,పిబ్రవరి 19ప్రభాతవార్త: స్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ సేవలు ఆదర్శమని బిజెపి నేతలు కొనియాడారు. శివాజీజయంతిని బీజేపీ ఆధ్వర్యంలో తిరుమల బైపాస్ రోడ్‌లో గురువారంనిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాధరెడ్డి, బిజెపి నాయకులు లోక ప్రభాకర్ నాయుడు, ఎస్. మస్తాన్, మల్లారపు రవిప్రసాద్, పాటూరు మనోజ్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎల్ కృష్ణయ్య , రాంకుమార్, పురుషోత్తం రెడ్డి, కిషోర్ రాయల్, ఆర్ఎస్ఎస్ నాయకులు కీర్తి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కడ ప్రాజెక్టు డైరెక్టర్ వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు దంపతులు



కుప్పం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త: కుప్పం ఏరియా అభివృద్ధి అథారిటీ ( కడా)ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సీఎం సతీమణి నారా భువనేశ్వరి హాజరయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి దంపతులకు కుప్పం నుంచి వెళ్లిన నాయకులు జైపూర్ లో మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం రాత్రి ముఖ్యమంత్రి దంపతులు జైపూర్ లోనే బస చేయనున్నారు.